వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 25 మే 2023


## రాజంపేట ఇన్‌ఛార్జి ఆర్‌డిఓగా కె.భాస్కర్




రాజంపేట అర్బన్, మే 24 ప్రభాతవార్త

రాజంపేట ఇన్‌ఛార్జి రెవెన్యూ డివిజనల్ అధికారిగా కె.భాస్కర్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో కొత్త అధికారి నియామకం జరిగేవరకు పరిపాలన బాధ్యతలు అజమాయిషీ చేసేలా చీఫ్ సెక్రటరి జవహర్‌రెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌ను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజంపేట సోమశిల భూసేకరణ యూనిట్-4 స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌గా పనిచేస్తున్న భాస్కర్‌ను నియమించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆర్‌డిఓ పులపత్తూరు గ్రామంలో పర్యటించారు. మౌళిక సదుపాయాలను పరిశీలించారు.

## రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్(డిపివో)గా జలాంల సుదర్శన్‌రెడ్డి

గాలివీడు, మే 24ప్రభాతవార్త:



రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ (డివోపి)గా మండల పరిషత్ అధ్యక్షుడైనా జల్లా సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం విజయవాడ లోని తన కార్యాలయంలో జల్లా సుదర్శన్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. తమ నాయకునికి డిపివో గా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపిలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, అన్నమయ్యపార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డిలకు గాలివీడు మండ లానికి చెందిన ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జల్లా సుదర్శన్‌రెడ్డి గతంలో కూడా జడ్పీటిసిగా, పార్టీ కన్వీనర్‌గా, ఎంపిపిగా, పార్టీ అధిష్టానం అనేక బాధ్యతలను నిర్వర్తించాడనే నమ్మక ంతో నేడు డైరెక్టర్ ఆఫ్ ప్రాసికూ ్యషన్స్ (డివోపి)గా జల్లా సుదర్శన్‌రెడ్డిని నియమించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

## ముంపు బాధితులతో
# నారా లోకేష్ ముఖాముఖి





జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లిలో గండికోట, రాజోలి రిజర్వాయర్ల ముంపు బాధితులతో బుధవారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా కార్యక్రమం అనంతరం బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ రైతు రాజ్యం తెస్తానని చెప్పారు. 108 రోజులుగా సీమలో పాదయాత్ర చేస్తున్నా కానీ ఇక్కడ రైతులేని రాజ్యంగా కనిపిస్తోందన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి రాయలసీమ రైతులకు జగన్ ఉరితాడు బిగించబోతున్నాడన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. డ్రిప్‌కు సబ్సిడీ ఎత్తివేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం కూడా అందించడం లేదన్నారు. పోలవరం, గండికోట, రాజోలి ప్రాజెక్టు నిర్వాసితులకు పరిమారం అందించడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తియ్యని మాటలు చెప్పి మోసం చేశాడన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన కల్పిస్తామన్నారు. ఈ ప్రభ్వుం వచ్చాక చంద్రబాబు మీకు ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ అందించడానికి నిధులు కేటాయించారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక న్యాయబద్ధమైన పరిహారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాజోలి ప్రాజెక్టు సామర్థ్యం గతంలో 2.9 టీఎంసీలు అని ఇప్పుడు 1.6 టీఎంసీలు అని జగన్ అంటున్నారు. పూటకో మాట మాట్లాడడం వల్ల రైతులు ఇబ్బంది పడతారు. ముంపు వాసులకు పరిమారం రూ.20లక్షలు ఇవ్వాలన్న దానిపై పార్టీ అధిష్టానంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. వ్యవసాయ శాఖ మంత్రి కోర్టులో దొంగతనం చేసి సీబీఐచుట్టూ తిరుగుతున్నారు. మంత్రి ఏనాడైనా రైతుల వద్దకు వచ్చారా? వ్యవసాయ శాఖా మంత్రి కనపడడం లేదని బోర్డు పెట్టాలి. మామిడి, చీనీ, దానిమ్మ వంటి హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించాలి. ఉపాధి హామీని గతంలో హార్టికల్చర్ అనుసంధానం చేసే సమయంలో ప్రభుత్వం మారిపోయింది. కొత్త రకాల మామిడి తీసుకోవాలి. మామిడి పరిశోధక కేంద్రం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. గండికోట ప్రాజెక్టు నిర్వాసితుల్లో పరిహారం రాని వారికి పరిహారం అందిస్తాం. ప్రభుత్వం వచ్చాక పల్లెలను పట్టించుకోవడం లేదు. పంచాయతీలను నిర్వీర్యం చేశారు. టీడీపీ హయాంలో వేసిన రోడ్లు, వంతెనలే ఇంకా ఉన్నాయి. బుక్కపట్నంనుపంచాయతీగా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యాదీవెనతో
# పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు

### రాయచోటి కలెక్టర్ గిరీషా పిఎస్, కడప జెసి గణేష్‌కుమార్

### ఉమ్మడి జిల్లాల్లో 70567 మంది విద్యార్థుల ఖాతాల్లో రూ.6248 కోట్లు జమ






రాయచోటి/ కడప మే 24, ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న విద్యాదీవెన కింద జనవరి, మార్చి 2023 త్రైమాసికానికి సంబంధించి 31,759 మంది విద్యార్థులకుగాను అర్హులైన 28,936 మంది తల్లుల ఖాతాలలో రూ.26.94 కోట్లు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు వేదిక నుంచి జగనన్న విద్యాదీవెన పథకం సంబంధించి 2023 జనవరి-మార్చి త్రైమాసికానికి సంబంధించి అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జగనన్న విద్యాదీవెన పథకం సంబంధించి ఆర్థిక లబ్ధిని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్వో సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి జాకీర్ హుస్సేన్ జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి సందప్ప, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులం, వివిధ సంక్షేమ అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదు, చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదన్న సమున్నత లక్ష్యంతో జగనన్న విద్యాదీవెనను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేవపెట్టిందన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో జగనన్న విద్యాదీవెన కింద 2023 జనవరి-మార్చి త్రైమాసికానికి సంబంధించి 31,759 మంది విద్యార్థులకుగాను అర్హులైన 28,936 మంది తల్లుల ఖాతాలలో రూ.26.94 కోట్ల మెగా చెక్కును విద్యార్థుల తల్లులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.

విద్యా దీవెన పథకం ద్వారా..పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. వారి తల్లిదండ్రుల కలలను కూడా సాకారం చేస్తోందని.. జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. కడప కలెక్టరేట్ విసి హాలు నుండి.. జేసీ గణేష్ కుమార్ తోపాటు ఎపి ఈఐడి డైరెక్టర్ బి. నాగ మల్లిక, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్, ఎస్సి, బీసీ కార్పొరేషన్ల ఈడీలు డా. హెచ్. వెంకట సుబ్బయ్య, డా.వి. బ్రహ్మయ్యలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం... 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండవ విడతగా.. జిల్లాలోని 38,808 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న విద్యా దీవెన" లబ్ధి మొత్తం రూ. 35,54,89,160ల మెగా చెక్కును.. విద్యార్థులు, వారి తల్లులకు.. గౌరవ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. జేసీ మాట్లాడుతూ... "జగనన్న విద్యాదీవెన" అనే పథకం.. రాష్ట్రంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం అందుకుని.. చదువుపై ఏకాగ్రతతో.. భవిష్యత్ లక్ష్యం పైపు అడుగులేయాని వారు ఆకాంక్షించారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి విద్యా సంబందిత సంక్షేమ పథకాల ఫలాలు అందలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి. లక్ష్యం అని.. "జగనన్న విద్యా దీవెన" లబ్ధి పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఎదు రయితే... సంబందిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి తెలియచేయ వచ్చ న్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బీసీ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి వల్లె కడప-బెంగళూరు రైల్వేలైన్ రద్దు

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి పురందరేశ్వరి ఆరోపణ



రాయచోటి, మే 24ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కడప-బెంగళూరు రైల్వేలైన్ రద్దు చేయమని కేంద్రానికి లేక రాశారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి పురంధరేశ్వరి ఆరోపించారు. రాయచోటి పట్టణం సాయి శుభ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ రాజంపేట కార్యవర్గ సమావేశానికి దగ్గుపాటి పురందరేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వేలైన్ క్యాన్సల్ చేయమని కేంద్రానికి లేఖ రాశారని, అంటే ఈ ప్రాంత ప్రజలపై నాయకులకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి వస్తున్న నిధులను సరైన లబ్దిదారులకు పంపిణీ చేయకుండా పక్కదారి పట్టించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిసో ్తందని ఆరోపించారు. ఆం ధ్రప్రదేశ్‌లో ఆరాచక విధ్వంసపూరిత పాలనతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామినా నిలవాలని బిజెపి చూస్తుంటే అవినీతిలో అగ్రగామిగా నిలిపే ప్రయత్నం వైసిపి ప్రభుత్వం చేస్తుందన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో అనీమిక్ కేసులను జీరో శాతానికి తీసుకురావాలి

### జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత శాఖల సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయరామరాజు




కడప మే 24, ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ అధికారుల సమన్వయంతో.. జిల్లాలో అనీమిక్ కేసుల నమోదును "0" శాతానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ సాధికారిత శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో.. గర్భినులు, బాలింతలు, బాలలకు అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలపై.. నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లతో కలిసి కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో.. కేవలం బాలింతలకు, గర్భవతులకు, బాలబాలికలకు మాత్రమే మహిళలకు, వృద్ధులకు కూడా సేవలు సేవలు అందివ్వాలని సూచించారు. వారికి సరైన పౌష్టికాహారం, ప్రణాళిక ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహిస్తూ.. మహిళలు, బాలికలకు రక్త హీనత (అనీమిక్) సమస్యలు రాకుండా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగ న్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి.లలో వైద్యాధికారులు వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదయిన గర్భవతులు, బాలింతల వివరాలను తెలుసుకోవా లన్నారు. వైఎస్ఆర్ జిల్లాను మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్ద డానికి వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సిడీపీవోలు క్రమం తప్పకుండా సూపర్వైజర్‌లతో, పీడి సీడీపీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిం చాలని సూచించారు. ఆరోగ్య శాఖ, మహిళా శాఖ, సచివాలయ, మహిళా పోలీసుల రికార్డుల్లోను గర్భవతులు, బాలింతల సంఖ్యకు సంబంధించి రికార్డులు ఒకేలా ఉండాలన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఎలాంటి సమస్యలు వున్నా తమ దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖఅధికారి డా. ఖాదర్‌వలీ, ఐసిడిఎస్ పిడి రాణీ, సీడీపీవోలు, అంగన్వాడీ సూపవైజర్లు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో డిసిసి బ్యాంకును లాభాల్లోకి తెచ్చాం

### డిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి



వైవీయూ మే 24, ప్రభాతవార్త

డిసిసి బ్యాంకులో పనిచేసే ప్రతి ఉద్యోగి సహకారంతో బ్యాంకును లాభాల బాట పట్టించామని డిసిసి బ్యాంకు చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి అన్నారు. కడప డీసీసీ సమావేశం బుధవారం స్థానిక హెడ్ ఆఫీస్ కాన్ఫెరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో కడప డీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్, ఆప్కాబ్ చైర్ పర్సన్ అయిన మల్లెల ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నష్టాలలో ఉన్న కడప డీసీసీ బ్యాంక్ ముఖ్యమంత్రి ఆప్కాబ్ వారి సహకారంతో లాభాల బాట లోకి తీసుకుని వచ్చామని అందుకోసం పదవి చేపట్టిన రోజునుండి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నామని మహాజన సభ కు తెలియ చేసారు. ఇప్పటి నుండి సొసైటీలను లాభాల బాట లోకి తీసుకుని రావడమే ధ్యేయంగా పని చేస్తామని, అందుకు సొసైటీ అధ్యక్షుల సహకారం కావాలని కోరారు. ఇప్పటికే చాలా సొసైటీల లో కల్యాణ మండపాలు నిర్మించడానికి, పెట్రోల్ బంక్‌లు స్థాపించటానికి, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించడానికి.. మొదలైన వాటికి కేవలం 1శాతం వడ్డీతో నాబార్డ్ నుండి ఋణాలు ఇప్పిస్తున్నామని.. బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడానికి కడప డీసీసీ బ్యాంక్ తక్కువ వడ్డీకి ఋణాలు ఇస్తుందని, ఆఫీస్ కోసం స్థలం కొనుక్కోవడానికి, భవన నిర్మాణానికి రూ 25 లక్షల వరకూ కూడా కడప డీసీసీ బ్యాంక్ ఋణాలు ఇస్తుంది అని...ఈ సౌకర్యాలు ఉపయోగించుకుని సొసైటీలు అభివృద్ధి పథంలోకి నడిపించాలని సభ్యులకు (సొసైటీ అధ్యక్షులను) మల్లెల ఝాన్సీ రాణీ విజ్ఞప్తి చేసారు.

కడప డీసీసీ బ్యాంక్ సీఈఓ శ్రీ కందుల రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ... డ్వాక్రా ఋణాలు అత్యంత తక్కువ వడ్డీకి ఇస్తున్న బ్యాంక్ కడప డీసీసీ బ్యాంక్ మాత్రమే అని, అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన కస్టమ్ హైరింగ్ సెంటర్స్, అమూల్ పాల వెల్లువ, జగనన్న తోడు, ఫిష్ ఆంధ్రా పథకాలను కడప డీసీసీ బ్యాంక్ విజయవంతంగా అమలు చేసింది అని, కేవలం 450 కోట్ల డిపాజిట్లు ఉంటే 2100 కోట్ల రుణాలు రైతులకు అల్పాదాయా వర్గాలకు అంద చేసింది అని వార్షిక నివేదిక ద్వారా సభ్యులకు వివరించారు.

రైతు బిడ్డలకు విద్యారుణాలు, రైతులకు గృహ రుణాలు ఇవ్వడానికి కడప డీసీసీ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది అని ఆ విషయం సొసైటీల ద్వారా ప్రజలకు తెలియ చేయాలని కోరారు. కడప డీసీసీ బ్యాంక్ నష్టాలనుండి లాభాల బాటలోకి నడిపించడానికి చైర్ పర్సన్ పడవిలోకి వచ్చిన రోజునుండి అవిశ్రాంతంగా శ్రమించారని.. ఆమె శ్రమ వలన పేరుకుపోయిన నష్టాలు పూడ్చుకుని, బ్యాంక్ లాభాలు ఆర్జించింది అని, ఆమె కు బ్యాంక్ తరుపున కృతజ్ఞలు తెలియ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్, పాలక వర్గానికి, ఆప్కాబ్ , నాబార్డ్ , కో ఆప్రేటివ్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఖాతాదారులకు అందరికి వార్షిక నివేదికలో కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ సమావేశంలో పేటిఎం వారి మొట్ట మొదటి "పాస్ మెషిన్" బాంక్ కరెంట్ అకౌంట్ ఖాతాదారు అయిన "బాహార్ కేఫ్ రెస్టారెంట్" వారికి ఇవ్వడం ద్వారా కడప డీసీసీ బ్యాంకులో పాస్ మెషిన్ లకు ప్రారంభోత్సవం జరిగింది.

## మొదటి రోజు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతం

కడప ఎడ్యుకేషన్, మే 24, ప్రభాతవార్త:

ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 62 పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ మొదటి మరియు 2వ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం ఉదయం మరియు మధ్యాహ్నం జరిగిన మొదటి మరియు రెండో సంవత్సరం (తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ ఒకేషనల్ సబ్జెక్టుల పరీక్షలకు గాను) 6180 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 5713 మంది విద్యార్థులు పరీక్షలు రాయడంతో 91.4% హాజరు నమోదు కావడం జరిగింది. 467 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కావడం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాలను పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంచి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య ఈ పరీక్షలు జరపడం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాలన్నిటినీ ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా జిల్లా ఆర్ఐవో కార్యాలయం నుంచి మరియు విజయవాడ నుంచి రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరీక్ష కేంద్రాలను నలుగురు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్, 10 మంది సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్ష కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఆర్ఐఓ రమణరాజు ప్రత్యేకంగా కడప నగరంలోని జేఎంజే జూనియర్ కాలేజీలో జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచనలు చేశారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు విధానాల అమలుకు చర్యలు

### - కడప ఆర్‌వీ అండ్ ఈఓగా బాధ్యతలు చేపట్టిన షేక్ మాసుంబాషా

కడప క్రైం, మే 24, ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబంధనల మేరకు విధానాలు అమలు జరిగేలా చూస్తామని, ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామనీ కడప విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి అదనపు ఎస్పీ షేక్ మాసుంబాషా అన్నారు. బుధవారం కడప విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా ఇటీవల అదనపు ఎస్పీగా పదో న్నతి పొంది కడపకు బదిలీపై వచ్చిన షేక మాసుంబాషా బాధ్యతలు స్వీకరించారు. మాసూం బాషా గతంలో కడప డీఎస్పీ గా 2 రెండు సంవత్సరాల పాటు పని చేశారు. కడప జిల్లాపై ఆయన పూర్తి అవగాహన ఉంది. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజా పంపిణీ వ్యవస్థతో పాటు నిత్యా వసర వస్తువుల కల్తీ నిరోధం, రైతులకు ఎరువుల, మందుల పంపిణీలో అవక తవకలు, హాస్టళ్లలో భోజన వసతులు, సౌకర్యాలతో పా టు తమ శాఖ పరిధిలోని ప్రతి అంశంపై క్షుణ్ణంగా పరిశీ లించడం, ఎప్పటికప్పుడు తమకు వచ్చిన ఫిర్యా దులు, సమాచారం మేరకు తనిఖీలు, పరిశీలనలు నిర్వహిస్తా మన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ పరిధి లోని వివిధ శాఖల అధికారుల సహకారంతో ప్రజలకు మేలు చేకూర్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

## ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలను ఉపయోగించాలి : డిపిఓ

రామాపురం, మే 24ప్రభాతవార్త:

మండలంలో ఉన్న ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలలో కాంపోస్టు ఎరువులను తయారు చేసి తద్వారా వచ్చే నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి ఐసిడిఎస్ ఇన్‌ఛార్జ్ పీడి ధనలక్ష్మి అన్నారు. బుధవారం చిట్లూరు ఎస్‌డబ్ల్యుపిసిని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి ధనలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. చిట్లూరు గ్రామ పంచాయతీ ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని తనిఖీ చేసి గ్రీన్ అ ంబాసిడర్లకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. రికార్డ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్మి కంపోస్ట్ తయారు చేయవలసినదిగా గ్రీన్ అంబాసిడర్‌లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం చిట్లూ కస్పాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సుందర్శించి అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. గర్భవతులకు శ్రీమంతాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల విస్తీరణాధికారి ఉషా రాణి, పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అరుణ, పద్మజ, సర ్పంచ్‌రామాంజనేయులు, గర్భవతులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు లబ్ధి

### - సేవకు ప్రతిరూపం వాలంటీర్ : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి టౌన్, మే 24ప్రభాతవార్త:

జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలు లబ్ధిపొందుచున్నాయని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి రూరల్ మండల సచివాలయాల వాలంటీర్ల పురస్కార ప్రధానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. డిఎల్‌డివో మల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ, వాలంటీ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందుచున్నాయన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటిసి వెంకటేశ్వరరెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్; మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లాఖాన్, వైస్ ఎంపిపి జైపాల్‌రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, తిరుపాల్ నాయుడు, కసిరెడ్డి వెంకట నరసింహారెడబ్బిలు, వాలంటీర్ల సేవలను కొనియాడారు.


ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి 98 డీఎస్సీ అభ్యర్థులు వినతిపత్రం II లో

## చేతివృత్తిదారుల సంక్షేమాన్ని విస్మరించిన జగన్ సర్కార్

జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:



ఏపీ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని మైలవరం ఐబీ నందు బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా చేతి వృత్తిదారుల సంఘాల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ వీరనాల శివనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలు సుమారు 1.70 కోట్ల మంది ఉన్నారని వీరి సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వంపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. 56 కార్పొరేషన్ల ద్వారా 139 కులాల వృత్తులను, బీసీలను, అభివృద్ధి పరుస్తానని చెప్పిన మాటలు బూటకమని బీసీ సబ్ ప్లాన్ పేరుతో గత గడిచిన రెండు బడ్జెట్లో ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు. చేతి వృత్తిదారుల సంక్షేమాన్ని జగన్ సర్కార్ పూర్తిగా విస్మరించిందన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు సంజీవరాయుడు, మునికుమార్, మత్స్యకార్మిక సంఘం నాయకులు రమేష్, వడ్రంగి కార్మిక సంఘం సుబ్రమణ్యం ఆచారి, రజక వృత్తిదారుల సంఘం ప్రసాద్, శివ, హనుమంతు, మినిస్వామి, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నాయకులు లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం..

జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:



మండలంలోని చింతలపాటి గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి వెళ్లి ప్రజల సమ స్యలు ఏమైనా ఉన్నాయనా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంత మేరకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సిద్దపల్లెలో యువగళం పాదయాత్ర..

జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:



మండలంలోని సిద్దపల్లె నుంచి జంగాలపల్లె, జె.కొట్టాలపల్లె, ఉప్పలూరు, నిమ్మలదిన్నె మీదుగా జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన యువగళం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ఇద్దరు డీఎస్పీలు ఉమామహేశ్వర్ రెడ్డి, నాగరాజు, 10 సీఐలు, 20 మంది ఎస్సైలు, 200 మంది సిబ్బంది పాదయాత్రకు బందో బస్తు ఏర్పాటు చేశారు. పాదయాత్ర సమయంలో నారా లోకేష్‌కు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.

## భర్త కనిపించలేదని భార్య ఫిర్యాదు

లక్కిరెడ్డిపల్లె, మే 24, ప్రభాతవార్త:

మండలంలోని కోరంపేటలో నివాసం ఉంటున్న లక్ష్మీపతి అనే వ్యక్తి కనిపించడం లేదని ఆయన భార్య లక్ష్మీ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లి కార్జునరెడ్డి తెలిపారు. లక్ష్మీపతి కర్ణాటక రాష్ట్రం బాగేపల్లికి చెందిన వ్యక్తిని బతుకుదెరువు కోసం కోనంపేటలో ఏడు సంవత్సరాలుగా నివాసం ఉంటూ రాళ్లుకొట్టుకుంటూ జీవించేవాడని తాగుడుకు బానిసై ఎక్కువగా అప్పులు చేశాడని దీంతో అప్పుల బాధలు తట్టుకోలేక పారిపోయినట్లు తెలిసింది. అతని ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మానసిక వేదనతో వ్యక్తి ఆత్మహత్య

కడప క్రైం, మే 24, ప్రభాతవార్త:

కడప నగరంలోని టుటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చిలకలబావి సమీపంలో కరీమూన్ కాంప్లెక్స్‌లో నివాసం ఉంటున్న షేక్ జమాల్ బాషా(36) అనే వ్యక్తి ఈనెల 23వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో మానసిక వేదనతో ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరి షబానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. షేక్ జమాల్ బాషా భార్య ఆరీఫున్‌కు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు సంతానం. జీవనాధారం కోసం ఆరీఫున్ ఏడాది క్రితం కువైట్‌కు వెళ్లింది. ఏడాది కిందటే మృతుని తండ్రి మదార్‌సాబ్ మృతి చెందాడు. అతని తండ్రి మరణించినప్పటి నుంచి తీవ్ర మానసిక వేదనతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు ఫిర్యాదు రావడంతో టుటౌన్ ఎస్సై జయరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనార్టీలకు 10 శాతం టికెట్లు కేటాయించాలి..

కడప వైద్యవిభాగం, మే 24, ప్రభాతవార్త:

ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో ఏపీ ముషాయికిన్ బోర్డు అధ్యక్షులు హజరత్ జకావులా హుసేని సాహెబ్, మషాకిన్ బోర్డు జనరల్ హుసేని సాహెబ్, మషాకిన్ బోర్డు జనరల్ సెక్రటరీ సిరాజుద్దీన్ బుకారి సాహెబ్, బోర్డు అధికార ప్రతినిధి సయ్యద్ సలావుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నజీర్ అహ్మద్ మహబూబ్ బాషాలు హైదరాబాదులో కలవడం జరిగింది. ఈ సందర్భంగా రకాల సాహెబ్ రుద్రరాజుతో మాట్లాడుతూ పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మైనార్టీలకు 10 శాతం టికెట్లు కేటాయించి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి రుద్రరాజు సానుకూలంగా స్పందించారు. అధిష్టానంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## పాఠశాల ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలి

కడప ఎడ్యుకేషన్, మే 24, ప్రభాతవార్త:



మనబడి నాడు-నేడు పనులను పాఠశాల ప్రారంభం నాటికి పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కడప నగరపాలక కమిషనర్ సాయి సూర్య ప్రవీణ్ చంద్ ఆదేశించారు. బుధవారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్, నగరపాలక ప్రాథమిక పాఠశాల, గాంధ్ల స్ట్రీట్ పాఠశాలలను ఆయన మనబడి నాడు-నేడు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పని జరుగుతున్న తరగతి గదులను విద్యార్థులకు పూర్తి స్థాయిలో జూన్ మొదటి వారానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం చారు. కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, 9వ డివిజన్ వైసీపీ ఇన్‌ఛార్జి కిరణ్, 8వ డివిజన్ వైసీపీ నాయకుడు సింధు, ప్రధానోపాధ్యాయులు నాగమని, యాస్మిన్ బేగం, ఏఈ స్వరూప, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి 98 డీఎస్సీ అభ్యర్థుల వినతిపత్రం

కడప ఎడ్యుకేషన్, మే 24, ప్రభాతవార్త:

1998 డీఎస్సీ క్వాలిఫైడ్ ఉపాధ్యాయ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులకు అందరికీ పోస్టులు ఇవ్వాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని బుధవారం కడపలో పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.చంద్రమౌళి, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత నవంబరులో అసెంబ్లీ సాక్షిగా 98 డీఎస్సీ క్వాలిఫై అయిన 5887 ఉపాధ్యాయ నియామకాలు భర్తీ చేస్తామని ప్రకటించారని కానీ డీఎస్సీ 98 అభ్యర్థులకు 4072 మంది మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని ఇంకా సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసిన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా 2672 మంది మిగిలి ఉన్నారని 98 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులైన వారందరికీ రోస్టర్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వలేదని వాపోయారు. కనీసం డీఎస్సీ 98 మిగిలిన 2672 మందికి రోస్టర్ పద్ధతిలో ఇచ్చేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సానుకూలంగా స్పందించారు.

## అవినాష్ అరెస్టుకు జాప్యం ఎందుకు..

- వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, మే 24, ప్రభాతవార్త:



అవినాష్‌రెడ్డి అరెస్టుపై సుప్రీం కోర్టు సానుకూలంగా ఉన్నా సీబీఐ స్వతంత్ర్య సంస్థ జాప్యం ఎందుకు చేస్తు న్నట్లని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. బుధవారం ఆయన జిల్లా తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎంపీ రఘు రామరాజును అర్ధరాత్రి అరెస్టు చేసిన సీఐడీ సంచలనం రేపితే సీఎం బాబాయ్ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ అవినాష్‌రెడ్డి విషయంలో ఆ పాటి తొందర సీబీఐకి లేదెందుకని ఆయన ప్రశ్నించారు. ఆయన అరెస్టుకు సీబీఐ వ్యవహరిస్తున్న తీరు మోదీ సర్కార్‌కు అప్రతిష్ట అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి సీఎస్ నాసర్‌అలీ పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో లోకేష్‌ను కలిసిన అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, మే 24, ప్రభాతవార్త:



తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జమ్మలమడుగు నియోజకవర్గంలోకి బుధవారం ప్రవేశించింది. ఈ సందర్భంగా లోకేష్‌కు తెలుగుదేశం పార్టీ కడప ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పేదల భూములు ఆక్రమించడం దుర్మార్గం..

కడప వైద్యవిభాగం, మే 24, ప్రభాతవార్త:



అనాదిగా పేదవాడు ప్రభుత్వ డికేటి భూములకు హక్కుదారుడుగా పట్టా కలిగి సాగు చేసుకుంటూ కాయ కష్టంతో జీవిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రులుగా అనేక మంది పరిపాలన చేసి పేదల భూముల జోలికి పోయిన సందర్భాలు లేవని, జగన్ సీఎం అయిన తరువాత దళిత బడుగు బలహీన, మైనార్టీ వర్గాల డీకేటి భూములు చుక్కల భూములు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటూ పాత రెవెన్యూ చట్టాలను మార్చి మండల స్థాయి అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేకుం డా రెవెన్యూ అడంగల్ పొందుపరిచి ఆన్‌లైన్ చేసి వైసీపీ నాయకులకు అక్రమంగా కట్టబెడుతు పేద వాడి ఆత్మశోభకు గురి చేస్తున్నారని తెదేపా కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇసుక, ఎర్రచందనం, మద్యపానం అక్రమ సంపాదన చాలక భూములను సైతం దోపిడీకి గురి చేయడం జగన్ మోహన్‌రెడ్డి పేదవాడి ఉసురు తగిలి పతనమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కొప్పర్తి వెంకటరమణ, ఎంఆర్‌పీఎస్ నాయకులు దళిత మిత్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా వెంకటనాథ, రమణ మాదిగ, జిలానీ బాషా తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన సుధాకర్ యాదవ్, వెంకట శివారెడ్డి

కడప వైద్యవిభాగం, మే 24, ప్రభాతవార్త:



జిల్లాలోకి అడుగుపెట్టిన లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్‌ను జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లె టీడీపీ సాధికార సమితి అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్, రాష్ట్ర రైతు, కార్యదర్శి వెంకట శివారెడ్డి, నాయకుల, కార్యకర్తలు కలిసి ఘన స్వాగతం పలికారు.

## దళిత తేజం - తెదేపా రౌండ్ టేబుల్ సమావేశంలో మందకృష్ణ మాదిగ

కమలాపురం, మే 24, ప్రభాతవార్త:



ఇటీవల మంగళగిరి తెదేపా కార్యాలయంలో దళిత తేజం - తెలుగు దేశం పార్టీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు మహాజన సోషలిస్టు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దళితులకు జరిగిన సాంఘిక, ఆర్థిక, రాజకీయంగా జరిగిన అన్యాయమాలపై క్షుణ్ణంగా మాట్లాడారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మందకృష్ణ మాదిగ డబ్బులకు అమ్ముడుపోయాడని మాట్లాడడం మంత్రిగారి దురహంకారానికి నిదర్శనమని మహాజన సోషలిస్టు పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నియమితులైన కె.వవి.రాజు మాదిగ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మందకృష్ణకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ కోకన్వీనర్ లక్ష్మయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సేవా పురస్కారాలు ప్రదానం

కమలాపురం, మే 24, ప్రభాతవార్త:



వాలంటీర్లకు సేవలకుగాను బుధవారం కమలాపురం ఎమ్మెల్యే పురస్కారాలు ప్రదానం చేశారు. కమలాపురం 1వ సచివాలయం వాలంటీర్ వెంకట రమణకు సేవా వజ్రపురస్కారం అందుకున్నారు. స్థానిక మండల పరిషత్ సభా భవనంలో వాలంటీర్ల సమావేశంలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషాచలపతి, ఎంపీపీ మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, సచివాలయ అధికారులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:

ఈనెల 21న విజయవాడలో ఎస్సీ, ఎస్టీల మీద జరుగుతున్న దాడుల గురిం చి అఖిలపక్షం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలతో పాటు మా అన్న మందకృష్ణ మాదిగ హాజరై ఎస్సీ, ఎస్టీల మీద జరుగుతున్న దాడులు, అత్యాచారాలు గురించి క్షుణ్ణంగా అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేశారు. మందకృష్ణ మాదిగకు వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక ఆయన మాట్లాడడం సరికాదన్నారు. ఇప్పటికైనా మంత్రి పెద్దిరెడ్డి ఎస్సీ, ఎస్టీలకు క్షమాపణ చెప్పాలని తెలిపారు. లేపిపక్షంలో అన్ని పక్షాలను కలుపుకొని నిరసనలు, రాస్తారోకోలు చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ సీనియర్ నాయకులు పాపోడు, రాజశేఖర్, ముద్దనూరు హరి కృష్ణ, చింతాకు రాముడు, కోట సుబ్బయ్య, పెద్ద పసుపుల వెంకట సుబ్బయ్య, లింగాపురం బాలసుబ్బన్న, బాలన్న, భూషణం, మంచాల ఓబులేసు, ఎంఆర్‌పీఎస్ నాయకులు చిన్న కొమెల్ల ప్రతాప్, అంజనా పురం శ్రీను, కంబాలదిన్నె ఓబులేసు, గుల్లకుంట ఓబులేసు ఉమేష్ రాజు, ఓబులేసు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

మైదుకూరు మే 24, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మైదుకూరు అర్బన్ మరియు రూరల్ మండల కార్యవర్గ సమావేశము బుధవారం మైదుకూరు బీజేపీ పార్టీ కార్యాలయం లో జరిగింది. కార్యక్రమానికి మైదుకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ, రమణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మైదుకూరు బీజేపీ కన్వీనర్ మాచునూరు సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా మే 30వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి లబ్ధిదారులను కలవాలని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్ని గ్రామాలకు ఇంటింట ప్రచారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఓ బి సి మండల అధ్యక్షుడు దేవేంద్ర, సీనియర్ నాయకులు రాజమోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వృద్ధులకు కంటి పరీక్షలు

ప్రొద్దుటూరు అర్బన్ మే 24, ప్రభాతవార్త



పట్టణంలో టిబి రోడ్డులోని సచివాలయం నందు వైఎస్ఆర్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు అప్తాల్మిక్ అధికారి రఘురామిరెడ్డి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో ఆపరేషన్స్ అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అద్దాలు అవసరమైన వారికి ప్రభుత్వం ద్వారా అందజేస్తామన్నారు. వృద్ధాప్యంలో కంటి చూపు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా 60 మందికి కంటిపరీక్షలు చేశారు. వారిలో ఇద్దరిని శుక్లాల ఆపరేషన్ కు రెఫర్ చేసారు. 20 మందికి అద్దాలు రెపర్ చేశారు. ప్రజలందరు ప్రభుత్వం అందించు వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్, వార్డ్ అడ్మిన్ సునీల్ కుమార్ రెడ్డి, కమ్యూనిటి ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీలు రెబకమ్మ, జ్యోతి, మల్లేశ్వరమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు ప్రణాళిక, కృషి ఉండాలి

ప్రొద్దుటూరు మే 24, ప్రభాతవార్త



పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాలమేరకు రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో భాగంగా బుధవారం రచయిత జంకా సుబ్ర మణ్యం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ కథలు, గేయాలు, పద్యాలలో వ్యాసకరణ విద్యార్థులు ఏరంగంలో అయినా విజయం సాధించాలంటే ఎలాం టి లక్షణాలను కలిగి ఉండాలో మొదలగు విషయాలకు బోధించారు. యోగా టీచర్ వెంకటసుబ్బమ్మ విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. బాలబాలికలు ప్రతిఒక్కరూ యోగా భ్యాసం చేసి ఉన్నత అభివృద్ధిలోకి రాగలరని ఆరోగ్యవంతంగా వుంటారని వివరించాలి. కార్యక్రమంలో కథా రచయిత చదువుల బాబు గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ చెస్ కోచ్ అరవింద్ తేజస్సులు హైస్కూలు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు : సిఐ

మైదుకూరు మే 24, ప్రభాతవార్త



వారం రోజుల క్రిందట మైదుకూరు పట్టణంలోని బద్వేలు రోడ్డులో ఒకే సారి నాలుగు షాపులలో దొంగతనం జరగడం అందరికీ తెలిసినదే. ఈ షాపులల్లో దొంగతనానికి పాల్పడిన అంతరాష్ట్ర దొంగను మైదుకూరు పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ముద్దాయి అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, నారాయణ నెల్లూరు గ్రామానికి చెందిన గొల్ల కుమార్ వద్ద నుండి ఒక సెల్ ఫోన్, ఒక బ్లూటూత్, 4వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ చలపతి తెలిపారు. ముద్దాయి గొల్ల కుమార్ ఇదివరకే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలాల్లో దొంగతనాలకు పాల్పడి నట్లు తెలిపారు. ఇతని పైన మొత్తం రెండు రాష్ట్రా లాల్లో 47 కేసులున్నట్లు తెలిపారు. మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ముద్దాయి వివరాలు సి.ఐ చలపతి వివరించారు. అరెస్ట్ చేసిన ముద్దాయిని కోర్టులో హాజరు పరిచినట్లు సి.ఐ చలపతి తెలిపారు. ఈ దొంగతనం కేసును పి.సి శివ గణేష్, బాల రంగయ్యలు చెందించారాని వారిని అభినంధించినట్లు ఇన్స్పెక్టర్ చలపతి, సబ్ ఇన్స్పెక్టర్ ఘన మధులేటి తెలిపారు.

## మరో గ్రంథాలయ ఉద్యమం చారిత్రక అవసరం

ప్రకాశం నుంచి శ్రీకాకుళం వరకు బైకు యాత్ర

ప్రొద్దుటూరు మే 24, ప్రభాతవార్త




ఆధునిక సాంకేతిక విజ్ఞానం సోషల్ మీడియా లాంటి ప్రసార సాధనాలన్నీ విద్యార్థుల జీవితాన్ని నాశనం చేస్తున్నాయని పుస్తక పఠనం ద్వారా మాత్రమే విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం చూపగలమని ఇందుకు మరో గ్రంథాలయ ఉద్యమం చారిత్రక అవసరమని భావించి ప్రకాశం జిల్లా కొండేపి మండలం జాల్లపాలెం మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి మరో గ్రంథాలయ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా ఈనెల 18న ఒంగోలు నుండి ఆయన బైక్ యాత్రను ప్రారంభిం చారు ఈ బైక్ యాత్ర బుధవారం సాయంత్రం ప్రొద్దు టూరు కు చేరుకుంది ఈ సందర్భంగా హోమస్పేటలో ఆయన పలువురు విద్యావేత్తలు సాహిత్య కారులు మేధావులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో మిత్ర జ్యోతి సాహితీ సంస్థ కార్యదర్శి మహమూద్ సభ్యులు డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ దస్తగిరి నిరసన మాజీ కార్యదర్శి వరలక్ష్మి ప్రముఖ కథా రచయిత దాదా హయత్ సృజన సామాజిక వేదిక కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి పౌర హక్కుల సంఘం కార్యదర్శి లెక్చరర్ సురేష్ బాబు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ సురేష్ రాయలసీమ విద్యార్థి వేదిక హరిత మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మీదేవి పలువురు టీచర్లు అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి: సీఐటీయూ

జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:




జమ్మలమడుగు పట్టణం లోని ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న దారుణాలు అరికట్టాలని సీఐటీయూ కమిటీ నాయకుడు దాసరి విజయ్ తెలి పారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమ్మలమడుగు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పేద ప్రజలు తమ ఆరోగ్యం బాగు కోసం ఆసుపత్రులకు వెళ్తున్నారని ఇదే అదునుగా భావించిన ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం టోకన్ పేరుతోనే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. మందులు, రక్త పరీక్షలతో ఇష్టా రాజ్యంగా దోచుకోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు దాసన్న, నరేంద్ర, దస్తగిరి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం

వీరబల్లి మే 22, ప్రభాతవార్త

మండలం లో గత 17 రోజుల నుండి వేసవి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నది. ఈ టోర్నమెంట్ రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బత్యాల చెంగల్ రాయుడు (బీసీర్ ) ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సాఫ్ట్ వేర్ స్ట్రైకర్స్ గ్రందే వాండ్లపల్లి, ఈడిగపల్లి జట్ల మధ్య హోరా హోరీ గా జరిగింది ఈ ఫైనల్ మ్యాచ్ లో ఈడిగపల్లి జట్టు పై గ్రందేవాండ్లపల్లి జట్టు గెలుపొందడం జరిగింది. గేలుపొందిన జట్టుకు మెదటి బహుమతి రూ. 50000లు రన్నెర్స్‌కు రూ.30000 లు ప్రదానం చేశారు. ఈ ప్రదానం తెలుగుదేశం పార్టీ నాయకులు పోతురాజు నవీన్, హేమ రాజ్, కొల్లి రవి నాయుడు, గుట్ట బాబు, చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో మొట్ట మొదటి సారిగా అత్యధిక బహుమతులతో నిర్వహించడం మొదటి సారి అన్నారు. క్రీడలకు గెలుపోటములు సర్వ సాదారణమని అన్నారు. ప్రతి క్రీడా కారుడు స్నేహ భావంతో పట్టుదలతో ఆడినప్పుడే గెలుపు వరిస్తుం దన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహించడానికి కృషి చేసిన కార్యక్రమం నిర్వాహ కులైన మండల తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి రాయ వెంకటేసు, యువ నాయకుడు వెంకటరమణ, కొల్లి అంజి, కొల్లి బాబు, కొల్లి శ్రీనాథ్, బాలకృష్ణ, అబ్బురి మల్లికార్జునలను అభినందించారు. ప్రతి ఏటా క్రికెట్ అభిమానుల కోసం టోర్నమెంట్ నిర్వహిస్తామని సమావేశంలో వారు తెలిపరు. కార్యక్రమంలో విఆర్డియస్ చైర్మన్ సురేంద్రా రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## యువత క్రికెట్ టోర్నమెంటును సద్వినియోగం చేసుకోవాలి

కావలిపల్లె ప్రీమియర్ లీగ్ పోస్టర్లు ఆవిష్కరించిన చమర్తి జగన్‌రాజు

వీరబల్లి మే 24, ప్రభాతవార్త

మండలంలోని ఒదివేడు గ్రామం, కావలిపల్లె దగ్గర రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు ఆర్థిక సౌజ న్యంతో కావలి పల్లె ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ వీరబల్లి మండల స్థాయి టోర్నమెంట్ 26వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 నుండి ప్రారంభం అవుతుందని క్రికెట్ నిర్వాహకులు తెలియజేశారు. విన్నర్ ప్రైజ్ 25000 వేల రూపాయలురన్నర్ ప్రైజె 15000వేల రూపాయలుమరియు ఫైనల్ మ్యాచ్ అవార్డులు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సీరియస్ ఉంటాయని తెలిపారు. కావలిపల్లెప్రీమియర్ లీగ్ వీరబల్లిమండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగన్ రాజు ఆవిష్కరించారు. ప్రతి క్రీడాకారుడు షూ ధరించవలెనని ప్రతి మ్యాచ్ కు కార్కు బాల్ తీసుకురావలెనని, అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయం అన్నారు. ఎటువంటి సిఫార్సులు పనిచేయవని మ్యాచ్ నిర్ణయించే తర్వాత తేదీని మార్చబడదు వర్షం పడితే మాత్రమే మ్యాచ్ సమయాన్ని మార్చడం జరుగుతుందని . టీం లో ఉన్న క్రీడాకారులు కారణాల చేతనైన మ్యాచ్ టైం కు రానిచో మేనేజ్మెంట్ తుది నిర్ణయం తీసుకోబడును.ఎటువంటి ప్రవేశ రుసుము లేదని మరిన్ని వివరాలకు 7993015545,9848566397 నెంబర్లను సంప్రదించవలసినదిగా తెలిపారు.

## వాలంటీర్లే ప్రభుత్వ రథసారధులు : ఎంపిపి

వీరబల్లి మే 24, ప్రభాతవార్త



వాలంటీరే ప్రభు త్వ రథ సారదులని మండల ఎంపిపీ గాలివీటి. రాజేంద్ర నాథ రెడ్డి తెలిపారు. బుధ వారం వాలంటీర్ ల సన్మా నం కార్యక్రమంలో భాగంగా గుర్రాప్పాగారిపల్లి, ఒడివీడు, మాట్లి పంచాయతీ లలో పని చేస్తున్న వాలంటీర్ లను శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో వాలంటీర్ లె రథ సారదలని చెప్పారు. ముఖ్య మంత్రి నమ్మకము కూడా వాలంటీర్ ల మీదే ఉందన్నారు. వారి పనితీరు అభినందనీయం అన్నారు. నేడు జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేడు ప్రజలకు సకాలంలో సక్రమంగా ఆందుతున్నాయాంటే దానికి కారణం వాలంటీర్ల వ్యవస్థ అన్నారు. వాళ్ళ పనితీరు గుర్తించి ప్రతి ఏటా వారికీ సన్మాణించడమే కాకుండా నగదు బహుమతులు కూడా అందిస్తున్నారన్నారు. కార్యక్రమం లో సర్పంచులు విజ య లక్ష్మి, శంకరమ్మ, నాగార్జునా చారి, ఎంపీడీఓ మల్లేశ్వరి, స్థానిక వైసీపీ నాయకులు ఈశ్వరయ్య, సుబ్బరామ రాజు, ఒడివీడు మహబూబ్ బాషా, అన్సర్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులే రైతులకు జీవనాధారం : ఎంపిపి

వీరబల్లి మే 24, ప్రభాతవార్త



ఉపాధి పనిలే అటు ప్రజలకు ఇటు రైతులకు జీవనాధారం అని ఎంపిపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉపాధి హామీ పనులపై గుర్రప్ప గారి పల్లి పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పను లతో పేద ప్రజలు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా జీవనో పాధి పొందుతున్నారన్నారు. ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి ఆ పనులను చేపట్టాలన్నారు గ్రామాల అభివృద్ధికి సంబం ధించిన పనులను కూడా గుర్తించాలని ఎంపిపీ రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పారు. రైతు లకు ప్రజలకు ఏ ఏ పనులు అవసరమో గ్రామ సభలో గుర్తించడం జరిగిం దన్నారు. ఎవరైనా జాబ్ కార్డులు లేని వారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకొని జాబ్ కార్డు పొంది పనులు చేసుకోవచ్చని ఎంపీడీవో మల్లేశ్వరి కోరారు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే తప్పక పరిష్కరిస్తానని ఆమె తెలిపారు ప్రభుత్వ సూచనల మేర కు ఉపాధి పనులు చేపట్టాలని ఆమె చెప్పారు ఉపాధి పనులలో ఎటువంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా నిర్వహించాలని ఎంపీపీ సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది స్థానిక వైసీపీ నాయకులు సుబ్బ రామరాజు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో మండల టిడిపి నాయకులు

ఖాజీపేట మే 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గలం పాదయాత్ర మంగళవారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ సుద్దపల్లి వద్ద జరుగుతున్న నేపథ్యంలో ఖాజీపేట మండల తెలుగుదేశం నాయకులు తుట్టే రాము యాదవ్ పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్ కు సంఘీభావం తెలిపారు. అనంతరం తుట్టే రాము యాదవ్ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాక్షస పాలన తొందరలోనే అంతం అయ్యి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు.సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమం అనంతరం లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు.

## నందమూరి శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

పెద్దమండ్యం మే 24 ప్రభాతవార్త



మహానాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావుగారి శత జయంతి ఉత్సవాలకు ఆహ్వానం పలికారు. ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరుగు మహానాడు, శతజయంతి ఉత్సవాలకు హాజరు కావాలని మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతంచేయాలని తెలుగుదేశం మాజి మండల అధ్యక్షుడు నాన బాలప్రసాద్ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై దృష్టి సారించండి

– ఎంపీడీవో ఆనంద్‌కుమార్



తంబళ్లపల్లె, మే 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని 11 సచివాలయాల పరిధి గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండలంలోని వెల్ఫేర్ అధికారులకు ఎంపీడీవో ఆనంద్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో వెల్ఫేర్ అధికారులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలైన ఆయుస్మాన్ భారత్, నేతన్న నేస్తం, కాపు నేస్తం, విద్యా దీవెన, వసతి దీవెన, హౌసింగ్‌తో పాటు సంక్షేమ పథకాల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని సూచించారు. మండలంలోని ప్రజలకు ఆధార్‌కార్డుల సవరణలు, నూతన కార్డుల ఏర్పాటు నిమిత్తం తంబళ్లపల్లె, కన్నెమడుగులలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేశామని మండలంలో ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డులు కలిగి ఉండేలా కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలుపై వెల్ఫేర్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా సహకరించాలని సూచించారు. ముఖ్యంగా ఆయుస్మాన్ భారత్ పథకంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఆయుఃస్మాన్ భారత్ పథకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అమలు కోసం సచివాలయ అధికారులు, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి పథకాల అమలులో వెల్ఫేర్ అధికారులు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పథకాల అమలులో మీకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తెస్తే పరిష్కార మార్గాలు అన్వేషిస్తామన్నారు. ఈ సమీక్షలో మండలంలోని వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# రామిగానిపల్లి తాగునీటి సమస్య పరిష్కరిస్తా

తంబళ్లపల్లె, మే 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ రామిగానివారిపల్లిలో గత రెండు మాసాలకు పైగా తాగునీటి సమస్య ఏర్పడింది. గ్రామంలో సుమారు 30 కుటుంబాలు పైగా ఉన్నాయని తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులతో మొరపెట్టుకున్నా పరిష్కారం కాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామానికి చెందిన జూనియర్ కాలేజీ కమిటీ ఛైర్మన్ మల్‌రెడ్డి, వెంకట రమణారెడ్డిలు బుధవారం ఎంపీడీవో ఆనంద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ప్రజలకు తాగునీటి సౌకర్యంతో పాటు గ్రామంలోని మూగజీవాలకు తాగునీరు లేక సుదూర ప్రాంతంలోని రా చెరువుకు తరలించాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో ఆనంద్‌కుమార్ తీవ్రంగా స్పందించి రామిగానిపల్లి తాగునీటి సమస్య స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సహకారంతో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట టిడిపి ధర్నా



నిమ్మనపల్లె, మే 24 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలోని నిమ్మనపల్లె-మదనపల్లె రోడ్డులో గల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. విద్యుత్ చార్జీలు పెంచడం దారుణమని, విద్యుత్‌ను సక్రమంగా పంపిణీ చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకుల ఆర్‌జె.వెంకటేష్, రెడ్డప్పరెడ్డి, మునిరత్నం, రమణ, మల్లికార్జున, లక్ష్మన్న, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ ద్వారా లబ్ధిదారులకు త్వరితగతిన సకాలంలో బిల్లులు



వాల్మీకిపురం, మే 24 ప్రభాతవార్త:

ఉపాధిహామీ ద్వారా పనులు చేసిన లబ్దిదారులకు త్వరితగతిన సకాలంలో బిల్లులు అందేలా సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని ఉపాధిహామీ ఏపీడీ మధుబాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ భవనంలో హాజరైన ఉపాధి హామీ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో రైతులకు ఇస్తున్న పండ్లు, పూల తోటల పెంపకం వివరాలను ప్రతి తోట పెంపకంనకు వస్తున్న ఆదాయంలకు సంబంధించిన పట్టికలను అందించాలన్నారు. పండ్లు, పూల తోటల పెంపకానికి సంబంధించిన రాయితీలపై సంబంధంచి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ వాణిశ్రీ, ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఏఓ హేమలత, ఏపీఎం నరసింహులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి యాత్రకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె, మే 24 ప్రభాతవార్త:

వేసవిలో వివిధ ప్రాంతాలను దర్శించి రావడానికి ఆర్టీసి వన్‌డిపో ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసిందని డిపో మేనేజర్ ఎంవి.రమణారెడ్డి తెలిపారు. ఈనెల 29న తిరుపతి జిల్లా శ్రీహరికోటలో ప్రయోగించే రాకెట్ కేంద్రం సందర్శన, జూన్ 3న అరుణాచలం ఆలయానికి వెళ్ళి రావడానికి ప్రత్యేక బస్సులను ఉపయోగించుకోవాలని తెలిపారు. బస్సులో ప్రయాణించదలచిన వారు మార్కెటింగ్ అధికారి 9441646104నెంబర్‌ను సంప్రదించాలని డిఎం తెలిపారు.

# వృద్ధులకు అన్నదానం, పండ్లు వితరణ

బద్వేలు అర్బన్, మే 24 ప్రభాతవార్త :



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం అనాథాశ్రమంలో ఉండే అనాథ వృద్ధులకు కోదండరామ ట్రేడర్స్ యజమాని మన్యం కోదండరామిరెడ్డి, సతీమణి సుబ్బలక్షుమ్మల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అనాథ వృద్ధులకు భోజన వసతితో పాటు పండ్లు, తినుబండారాలను వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మన్యం కోదండరామిరెడ్డి మాట్లాడుతూ అనేక రకాలుగా ఆసరా కోల్పోయి అనాథాశ్రమాన్ని ఆశ్రయించిన అనాథ వృద్ధులకు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. తమ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆశ్రమంలోని అనాథ వృద్ధులను ప్రేమానురాగాలతో పలుకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్యం రవి కుమార్ రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వేంపల్లిలో ఘనంగా గంగజాతర

మదనపల్లె, మే 24 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలంలోని వేంపల్లి, అంకిశెట్టిపల్లెల్లో మంగళ, బుధవారాల్లో గంగజాతర వైభవంగా జరిగింది. అమ్మవారికి మహిళలు దీలు, బోణలు పట్టి భక్తులు మొక్కులు తీర్చుకొన్నారు. ఈ జాతరకు మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, దొమ్మలపాటి రమేష్, యశ్వీరాజ్‌లు పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ చలపతి, నాయకులు, పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో మార్చురీగదిని ఆదునీకరణచేయాలి

సిపిఎం పట్టణ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి

మదనపల్లె, మే 24 ప్రభాతవార్త :



మదనపల్లెలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న మార్చురీ గదికి ఏసి ఏర్పాటు చేసి, మృతి చెందిన మృతదేహాలకు రక్షణ కల్పించాలని పట్టణ సిపిఎం కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి సిపిఎం కార్యాలయంలో తెలిపారు. మార్చురీకి వచ్చే మృతదేహాలను కుళ్ళనీయకుండా, ప్రజీర్ బాక్స్‌లు ఏర్పాటు చేయాలని, గదిలో కరెంటు, ప్లెక్స్ బాక్స్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. సౌకర్యాలు కల్పించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండ్ంట్ తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వెంకటేష్, నాగరాజులు పాల్గొన్నారు.

# కూలీరేట్లు పెంచాలని ఏఐటియుసి నాయకులు నిరసన

మదనపల్లె, మే 24 ప్రభాతవార్త :



ఆర్టీసి లైసెన్స్ పోర్టర్ల కూలీల రేట్లు పెంచి తక్షణం ఒప్పందం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఆర్టీసి డిపో బస్టాండు వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కూలీలకు కూలిరేట్లు ఒప్పందం ముగిసి మూడు నెలలు కావస్తున్నా అధికారులు పటిటంచుకోవడం లేదని, వారికి పిఎఫ్, భీమా, యూనిఫామ్, ఐడికార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యపోరాటు సాగిస్తే ఎంత మొండి ప్రభుత్వమైనా దిగిరావాలని చూసించారు. కార్గో సంస్థలు లైసెన్స్ కూలీల రెక్కల కష్టంపై జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం పన్నుల మీద పన్నులు వేస్తూ బాదుడు కార్యమ్రకం సాగిస్తొందన్నారు. పోర్టర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోర్టర్లు రమణనాయుడు, గంగులు, దామోదర్‌బాబు, మౌళాలి, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో టైర్ల దొంగ అరెస్ట్



మదనపల్లెక్రైం, మే 24 ప్రభాతవార్త :

పట్టణంలోని వన్‌టౌన్ పోలీసులు బుధవారం టైర్ల దొంగను అరెస్టు చేశారు. డిఎస్‌పి కేశప్ప, సిఐ మహబూబ్‌బాషా, ఎస్ఐ హరిహరప్రసాద్ కథనం మేరకు స్థానిక డిఎస్‌పి కార్యాలయం ఎదురుగా గరుడటైర్ల కంపెనీలో పనిచేస్తున్న కొక్కంటి క్రాస్‌లో ఉండే క్రిష్ణమూర్తి వారి వద్ద ఉద్యోగం మానేశ్వాడు. డూప్లికేట్ కీస్ రెడ్డి చేసుకొని రూ.6.5లక్షలు విలువ చేసే 380టైర్లను ఇటీవల కంపెనీలో చోరీ చేశాడు. చోరీపై మేనేజర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి సిఐ నిందితున్ని అరెస్టు చేశారు.

# వైసీపీ గెలుపుకోసం సమిష్టిగా శ్రమిద్దాం

ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి



వాల్మీకిపురం, మే 24 ప్రభాతవార్త:

రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం సమిష్టిగా శ్రమిద్దామని ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ బుధవారం ఆయనను కలిసి రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ డైరెక్టరుగా తన నియామకానికి సహకరించినందుకు హరీష్‌రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాబోయే ఎన్నికల్లో వైసీపీ హ్యాట్రిక్ విజయం కోసం పార్టీ శ్రేణులను సంసిద్ధం చేసి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం చేసేందుకు అంకిత భావంతో పనిచేయాల్సి ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పక్ష టీడీపీ అడ్డుకుంటున్న దుర్మార్గపు చర్యలను ప్రజలకు వివరించాలని సూచించారు. సమర్ధవంతమైన పరిపాలన, ప్రజా పయోగ పథకాలతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందని, పార్టీలు కులమతాలకు అతీతంగా ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చి సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలన పట్ల సంతప్తిని వ్యక్తం చేస్తూ సంతోషంగా ఉన్నారని ప్రతిపక్ష తెదేపా నేత చంద్రబాబునాయుడు, లోకేష్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దాదాపుగా పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సైఫుల్లా, రహంతుల్లా, ఉమ్మర్‌సాహెబ్, ఖాదర్‌బాషా, జవహర్‌బాషా, జాకీర్, బాబు, సమీ, అలీ, అన్సర్, ఫయాజ్, మౌలానా, సాదిక్ హజరత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేళ్లమందలో బద్వేలు వాసి దారుణ హత్య

పీలేరు, మే 24 ప్రభాతవార్త:



జిల్లేళ్ల మంద లో బద్వేలు వాసి నరసింహులు(45) మేస్త్రీగా పని చేస్తూ మంగళవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురైయ్యాడు. నరసింహులు జిల్లేళ్లమంద పంచాయతీ దేవాండ్లపల్లెకు చెందిన రాజన్న అనే కూలీకి రూ.2లక్షలు అప్పు ఇచ్చాడు. ఏడాదైనా చెల్లించలేదని నరసింహులు అడిగిన పాపానికి మేస్త్రీని ఊరి చివరకు పిలిచి రాజన్న పథకం ప్రకారం కర్రతో తలపై మోది కొట్టి చంపినట్లు ప్రాథమిక సమాచారం. ఘటన స్థలాన్ని కేవిపల్లె ఎస్సై లోకేష్ పరిశీలించి పంచనామా అనంతరం మతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# రైతులకు పనులు కావాలంటే నిరీక్షించాల్సిందే..!

– సచివాలయాల వైపు కన్నెత్తి చూడని వీఆర్వోలు

కలికిరి, మే 24, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీలలో రైతులకు, ప్రజలకు ఏ పని కావాలన్నా మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి గంటల తరబడి నిరీక్షించాల్సిందే అని రైతులు, అర్జీదారులు వీఆర్వోల పనితీరుపై ఆందోళన చెందుతున్నారు. ప్రజలు తమ సమస్యలపై మండల కేంద్రాలకు తిరగకూడదని రెవెన్యూ సేవలు ప్రజల వద్దకే వెళ్లాలని మహోన్నత ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు, రైతులకు ఏ సర్టిఫికెట్లు కావాలన్నా ఏ సమస్యలున్నా తమ పంచాయతీ పరిధిలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అక్కడ వీఆర్వోలు, అర్జీలపై నివేదికలు రాసి తహసీల్దారుకు పంపడం అక్కడి నుంచి ఆయన సంతకం అయిన తరువాత నేరుగా సచివాలయంలో అర్జీదారులు పత్రాలు పొందాలనేది సచివాలయ వ్యవస్థ ఉద్దేశం. కానీ మండలంలో సగానికి పైగా వీఆర్వోలు సచివాలయాలకు రావడం లేదని ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి ముఖ ఆధారిత హాజరు ఉంది. కానీ వీఆర్వోలకు ప్రభుత్వం మినహాయింపు ఇవ్వడంతో తహసీల్దారు కార్యాలయానికి వచ్చి కార్యాలయంలో తిష్ట వేస్తున్నారు. కానీ కొందరు వీఆర్వోలు సచివాలయాలకు వెళ్లి అక్కడే మధ్యాహ్నం వరకు ఉంటూ ప్రజల సమస్యల అర్జీలు స్వీకరిస్తూ వాటిని పరిష్కరిస్తున్నారు. వీఆర్వోలను పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. కొందరు వీఆర్వోలు సమస్యల పరిష్కారం కోసం అర్జీదారుల నుంచి ఒక్కో పనికి ఒక్కో రేటు కేటాయించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసుకొని పనులు చేయడం లేదని పలువురు బాధితులు గగ్గోలు పెడుతున్నారు. వీఆర్ఏలను సచివాలయాలకు పంపి వీఆర్వోలు మాత్రం తహసీల్దారు కార్యాలయంలోనే ఉంటున్నారు. ప్రజలకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా, పనులు కావాలన్నా సచివాలయంలో నమోదు చేసుకొని ఆ తరువాత తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి వీఆర్వోల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. దీంతో సీఎం మహోన్నత ఆశయంతో అమలు చేసిన సచివాలయ వ్యవస్థ ఆశయం నీరు గారుతోంది. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి వీఆర్వోలు సచివాలయాలకు వెళ్లి అక్కడ ప్రజలకు అందుబాటులో ఉండి అలాగే 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యల అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ ప్రజా ప్రతినిధులు, గ్రామీణ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం

వాల్మీకిపురం, మే 24 ప్రభాతవార్త:



తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభి రామాలయంలో బుధవారం శ్రీరాముడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో సుప్రభాతసేవ కార్యక్రమం అనంతరం నిత్యసేవలు నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన శ్రీసీతారాముల వారిని మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో అధిరోహింపచేశారు. అనంతరం భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీసీతారాముల కళ్యాణాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. సాయంత్రి తిరుచ్చిపై అధిరోహించిన శ్రీసీతారాముల వారు మంగళవాయిద్యాల నడుమ వాల్మీకి క్షేత్రంలోని తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కళ్యాణోత్సవ ఆర్జిత సేవలో పాల్గొనే దంపతులకు స్వామివారి ప్రసాదాలు , వస్త్రాలను ఉచితంగా పంపినీ చేశారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, బాషికాచార్యులు కష్ణస్వామి, టీటీడీ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్‌గా మారిన సర్పంచ్

పీలేరు, మే 24 ప్రభాతవార్త:



పీలేరు పంచాయతీ ప్రథమ పౌరుడైన హబీబ్ బాషా పాడైన నీటి పథకం మోటరును మరమ్మతు చేసేందుకు ప్రాజెక్టులోకి కార్మికులతో పాటు దిగారు. పీలేరు పంచాయతీకి తాగునీటి సౌకర్యం కోసం సదుం మార్గం గార్గే య ప్రాజెక్టులో మోటరు ఏర్పాటు చేశారు. అది మూడు రోజులుగా పనిచేయలేదు. దీంతో పంచాయతీ కార్మికులు, మెకానిక్‌తో కలిసి బుధవారం సర్పంచి ప్రాజెక్టు నీటిలో దిగి మోటరును బాగుచేసి పీలేరు పట్టణంలోని వీధులకు నీటిని సరఫరా చేశారు సర్పంచి చొరవను స్థానికులు అభినందించారు.

# యువత సేవాభావం కలిగి ఉండాలి

– అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు



బద్వేలు అర్బన్, మే 24 ప్రభాతవార్త :



సమాజంలో యువత ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద రిపోర్టర్ రహీం, అశోక్ ఆన్‌లైన్ సెంటర్ బసవి అశోక్, మైలాన్ ల్యాబొరేటరీ లిమిటెడ్, హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ బి.చెన్నకృష్ణా రెడ్డిల సహకారంతో సుమారు 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోజు రోజుకూ అధిక ఉష్ణోగ్రతల వల్ల మధ్యాహ్నం సమయంలో ప్రజలు బయట తిరగాలంటేనే భయాందోళనకు గురికావలసిన పరిస్థితి ఏర్పడింది. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజూ మధ్యాహ్నం ప్రజలకు ఉచితంగా మజ్జిగ వితరణ కేంద్రాన్ని దాతల సహకారంతో నిర్వహించడం సంతోషకరం అన్నారు. రిపోర్టర్ రహీంతో పాటు పలువురు యువకులు కరోనా మహమ్మారి సమయంలో అనేక మంది నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడమే కాకుండా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని వారికి శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీఐ వెంకటేశ్వర్లుకు రహీం శాలువా కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి, ఓబయ్య, అహమ్మద్, వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, ఉరిమి నాగేంద్ర, చెక్కా అనిల్, నేలపాటి బాబు పాల్గొన్నారు.

# యువగలం పాదయాత్రలో పాల్గొన్న మాజీ శాసన సభ్యురాలు కె. విజయమ్మ

పోరుమామిళ్ళ రూరల్, మే 24ప్రభాతవార్త:

జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లి గ్రామంలో లోకేష్ యువగలం పాదయాత్రలో బద్వేల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు కె. విజయమ్మ, యువ నాయకుడు రితీష్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాకు భూమి పూజ



కమలాపురం, మే 24, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీ ప్రజల సమగ్ర తాగునీటి సరఫరా పథకం కింద రూ.58.20 కోట్లతో పనులకు బుధవారం భూమిపూజను కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి నిర్వహించారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, వైస్ ఛైర్మన్‌లు మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, సాదిక్, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, సీనియర్ నాయకులు ఆర్వీఎన్ఆర్, రాజుపాలెం సుబ్బారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ లక్కిరెడ్డి మైసూరారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుల్లారెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువగలం పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్ర దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి శివశంకర్

పోరుమామిళ్ళ రూరల్, మే 24ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగలం కర్నూలు జిల్లా నుంచి కడప జిల్లాకు ప్రవేశించిన సందర్భంగా నారా లోకేష్‌తో పాటు పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి శివశంకర్ పాల్గొన్నారు.

# కడపలో మొల్ల అకాడమీ ఏర్పాటు చేయాలి

– సాహితీవేత్త విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు

బద్వేలు, మే 24 ప్రభాతవార్త :



వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడపలో తెలుగు రామాయణం తొలి రచయిత్రి మొల్లమాంబ పేరుతో తెలుగు అకాడమీ ఏర్పాటు చేయాలని, కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి త్వరలో వినతిపత్రం సమర్పించి విన్నవించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మొల్ల మందిరం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ శాలి వాహన వంశంలో జన్మించిన మొల్ల ఏడు దశాబ్దాల క్రితమే మహిళా సాధికారతకు పాటుపడిందన్నారు. తన రామాయణ రచనలో సీతాదేవికి, ఇతర మహిళలకు పెద్దపీట వేసి మహిళా ఔన్నత్యానికి కృషి చేసిందన్నారు. తెలుగు భాష సుసంపన్నత కోసం తన పేరుతో మొల్ల రామాయణాన్ని సరళమైన భాషలో రచించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి జిల్లా కేంద్రమైన కడపలో మొల్లమాంబ పేరుతో తెలుగు అకాడమీ నెలకొల్పాలని కోరారు. తొలుత మొల్ల విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మొల్ల సాహితీపీఠం కోశాధికారి గుమ్మళ్ళ శ్రీనివాసులు, మూర్తి పెంచలయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెల్లెలు జ్ఞాపకార్థంగా అన్నదానం

రైల్వేకోడూరు రూరల్, మే 24 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని హెచ్ఎంఎం హైస్కూల్లో గత రెండు సంవత్సరాల క్రితం హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తూ బత్తల విజయమాలతి కరోనాతో మృతిచెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆమె సోదరులు బత్తల ప్రతాప్‌రాజ్‌కుమార్, బత్తల ప్రదీప్‌రాజ్‌కుమార్‌లు గాంధీబొమ్మ వద్ద 400 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ చెల్లెలు సమాజంలోని విద్యార్థుల కోసం ఆప్యాయత అభిమానంతో చక్కటి విద్యను చిన్నారులకు నేర్పించి చదువుల తల్లిగా గుర్తింపు పొందారని, అనివార్య కారణాల వల్ల కరోనా మహమ్మారికి గురై తమ చెల్లెలు మృతి చెందిందని ఆమె మృతిని స్మరిస్తూ ఆమెను గుర్తు చేసుకుంటూ ఆమె కోసం వందలాది మందికి అన్నదానం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య, రవూఫ్, రమేష్, రాజన్న, వైఎస్ కరిముల్లా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ఒంటిమిట్టమే24ప్రభాతవార్త:



స్థానిక జెడ్‌పి ఉన్న త పా ఠశాలలో 1991వ బ్యాచ్ విద్యా ర్థుల ఆత్మీయ సమావేశం ఘ నంగా నిర్వహించారు. బుధవా రం ఒంటిమిట్టలోని ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు కలిశారు. ఈ కార్యక్రమనికి అప్పటి ఉపాధ్యాయులను పిలిచివారిని ఘనంగా సన్మానించా రు. ఉపాధ్యాయులు కుళాయిరెడ్డి, నాగముని రెడ్డి,బాలమ్మ,వెంకటరెడ్డి, గోపి కృష్ణ, ఎస్వీరమణ, బారతి,పసుపులేటి శంకర్ ,వైసి సుబ్బరాయుడు ఉవిచ్చే శారు. విద్యార్ధులు ఘనంగా ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. రామాలయం నుంచి బ్యాండ్ మేళాలతో వచ్చారు.33 సంవత్సరాల తరువాత కలుసుకోవడం తో ఒకరిని ఒకరు ఆప్యాయతగా పలుకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నరు.ఈసందర్భంగా ఉపాధ్యాయుడు కుళాయిరెడ్డి మాట్లాడుతూ క్రమశక్షణ పట్టుదలతో ఉన్నత శిఖరాలు ఆదిరోహిచవచ్చు నన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్దులు వేణుగోపాల్‌రెడ్డి,శ్రీనివాసులు, శాంత ,సుబ్బరాయుడు,తదితరులుపాల్గోన్నారు.

# జగనన్న విద్యా కానుకలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

వాల్మీకిపురం, మే 24 ప్రభాతవార్త:



విద్యార్థులకు పంపిణీ చేయనున్న జగనన్న విద్యా కానుక పంపిణీ విషయంలో ఆలస్యమైన లేక తేడా లొచ్చినా చర్యలు తప్పవని కమ్యూనిటీ మొబలైజర్ అధికారి కరుణాకర్ అన్నారు. బుధవారం పట్టణంలో ని ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాలలోని జేవికే స్టాక్ పాయింట్ అయిన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్ రిజిస్టర్ పరిశీలనతో పాటు అక్కడి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. రాబోవు విద్యా సంవత్సరంలో ప్రతి పిల్లాడికి జేవీకే కిట్లు అందే విధంగా చర్యలు ఉండాలని సూచించారు. అనంతరం పట్టణంలోని జెట్టిపాళెం ప్రభుత్వ పాఠశాలలోని మరుగుదొడ్ల సమస్యపై తహశీల్దారు ఫిరోజ్ ఖాన్‌తో కలిసి వెళ్లి పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఎంఈఓ వెంకటరత్నం, హెచ్ఎం పద్మావతి, సీఆర్పీలు రమణప్ప,ముత్యాలు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణ దానంతో సమానం

జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:



జమ్మలమడుగు క్యాంబెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టంగుటూరు పార్వతి అనే మహిళకు ఏబీ పాజిటీవ్ రక్తం అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్‌రావును సంప్రదించారు. వారు వెంటనే స్పందించి చాంద్ బాషా ఏబీ పాజిటీవ్ రక్తాన్ని రక్తదానం చేశారు. రక్తదాత అయిన చాంద్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు, శివ సాయినాథ్, సుభహాన్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రష అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

– ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీటీసీ

జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:



రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలే సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, జడ్పీటీసీ మహాలక్ష్మీ అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని వద్దిరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే, ఎంపీపీ చేరెడ్డి సావిత్రి, వద్దిరాల ఎంపీటీసీ అల్లె శారద, చెన్నారెడ్డి, జడ్పీటీసీ, మహాలక్ష్మీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘతన సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నవరత్నాలు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలని అందుకు తగిన చర్యలు తీసఉకోవాలని అధికారులనఉ ఆదేశించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రారెడ్డి, వద్దిరాల ఎంపీటీసీ, అల్లె శారదా చెన్నారెడ్డి, నేతలు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, వద్దిరాల సర్పంచ్ జయశ్రీ, మండల ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, వవినయ్‌కుమార్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్, శివరామిరెడ్డి, మౌలాలిరెడ్డి, రామయ్య, మేడగం చిన్న సుబ్బారెడ్డి, పలువురు అధికారులు, మరియు మండలంలోని వైసీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రైల్వేకోడూరు రూరల్, మే 24 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతికి పక్కనే ఉన్న విపిఆర్ కండ్రిక గ్రామ పంచాయతిలో ఉన్న మామిడి తోటల్లో కాపలాదారిగా ఉన్న లక్ష్మయ్య(47) అనేవ్యక్తిని మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మామిడితోటలో కాపలా ఉన్న లక్ష్మయ్యను కొంతమంది దాడిచేసి చంపివేసినట్లు స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. సమాచారం తెలుసుకున్న రాజంపేట డిఎస్‌పి చైతన్య, సిఐ విశ్వనాథ్‌రెడ్డిలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతుని వివరాలను సేకరించారు. అదేవిధంగా మృతుడు ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకుని స్టంట్ వేసుకున్నాడని, మామిడి తోటల్లో కాపలా ఉన్న సందర్భంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి ఉంటారని అదేకోవలో మృతిచెంది ఉంటాడని స్థానికులు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అయితే నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజంపేట డిఎస్‌పి డాగ్ సా డ్క్వ్ రమ్మనడంతో కొన్ని ప్రాంతాలను గుర్తించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఏది ఏమైనప్పటికి పోలీసులు హత్య విషయాన్ని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి మృతుడిని రాజంపేట శవపరీక్ష నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జర్నలిస్టు కాలనీకి అన్ని సౌకర్యాలు కల్పిస్తాము

ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి

ఒంటిమిట్ట మే 24 ప్రబాతవార్త:

జర్నలిస్టు కాలనీకి త్రాగునీరు,విద్యుత్, రోడ్లు, కాలనీకి కావలసిన అన్ని వసతుల ఏర్పాట్లుకు సహాయ సహకారాలు అందిస్తామని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యలయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణి చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లోవున్న జర్నలిస్టుల ఇంటి స్థలాల పట్టాలు ఇప్పుడు పంపిణి చేయడం సంతోషంగా వుందన్నారు.జర్నలిస్టు కాలనీని మంచి కాలనీగా తీర్చుదిద్దుతామని తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డంజనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి,ఒంటిమిట్ట సర్పంచ్ సుజాత, సర్ప ంచ్‌లు లక్ష్మనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి,వెంకటరెడ్డి,రమణ, తదితరులు పాల్గోన్నారు.

# ఆక్రమిత భూములపై స్పందించి అర్హులకు భూ పంపిణీ చేయాలి

సీపీఐ డిమాండ్

ఓబులవారిపల్లె, మే 24, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న ప్రభుత్వ ఆక్రమిత భూములుస్వాధీనం చేసుకొని అర్హులైన నిరుపేదలందరికీ 8వ విడత భూ పంపిణీ అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పంపిణీ చేయాలని రైల్వేకోడూరు ఏరియా కార్యదర్శి జ్యోతి చెన్నయ్య, మండల కార్యదర్శి నాగమ్మలు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీర్‌మున్నీకి వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా జెడ్‌హెచ్‌డీసీ భూములైన 2, 1 కాలనీలో బినామీ పేర్లతో కొందరు యథేచ్ఛగా రాజకీయ అండదండలతో కొన్నేళ్లుగా పేదల భూములు అన్యాక్రాంతం చేసి ఆక్రమించి బినామీ పత్రాలు సృష్టించి వారి బంధువుల పేర్లపై భూములు పట్టాల రూపంలో స్వాహా చేసిన భూములను పరిశీలించి రీ సర్వే చేయించి అర్హులైన నిరుపేదలకు భూములు పంపిణీ చేయాలన్నారు. అలాగే అర్హులైన కొందరికి భూములు ఎక్కడున్నాయో తెలియడం లేదని కమ్మపల్లె, జ్ఞానంపల్లె, అయలరాజుపల్లె గ్రామాల దళితులు పెద్దఎత్తున బుధ, గురువారాల్లో తహసీల్దారు కార్యాలయంలో తమ సమస్యలను అధికారులకు తెలిపారు. అంతేకాకుండా ముక్కవారిపల్లె సర్వే నెంబర్ 1085లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు పట్టాలున్నాయంటూ ఆక్రమించారని వాటిని స్వాధీనం చేసుకొని బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ముందే అధికారులు పట్టాలున్నాయంటూ భూములను సాగు చేసుకోవాలని చెప్పడం హాస్యస్పదమన్నారు. లక్షల విలువ చేసే భూములు కావాలని అధికారులను కోరారు. అర్హులైన నిరుపేదలందరికీ భూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూలపల్లెలో మంచినీటి సమస్య పరిష్కరించిన ప్రసాద్‌బాబు

రాయచోటి, మే 24ప్రభాతవార్త:

రాయచోటి మండలం మాధవరం పంచాయతీ మూలపల్లెలో రెండు వారాలుగా మంచినీటి బోరు పనిచేయకపోవడంతో ఆ గ్రామ ప్రజలు టిటిడి పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. బోరు మోటర్ మరమ్మత్తుకు కేబుల్ వైర్ కొనుగోలు తదితర వాటికి ప్రసాద్‌బాబు తన సొంత నిధులను ఇచ్చి పరిష్కరించారు. రెండు వారాలుగా మంచినీటికై ప్రజలు ఇక్కట్లు గురవుతుండే సమయంలో మంచినీటి బోరు మరమ్మత్తు చేయడంతో గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

# యువగళంలో నారా లోకేష్‌ను కలిసిన విజయమ్మ, రితీష్

బద్వేలు, మే 24 ప్రభాతవార్త :



తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కడప జిల్లాలో అడుగుపెట్టిన సందర్భంగా బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్ రెడ్డి కలిసి సాదరంగా స్వాగతం పలికారు. ఇప్పటికే 100 రోజులు దాటిన నేపథ్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా సాగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకెళ్తున్న నారా లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్న నేపథ్యంలో జిల్లాలోన తెలుగుదేశం పార్టీ నాయకులంతా సాదర స్వాగతం పలికిన వారిలో విజయమ్మ, రితీష్ రెడ్డిలు కూడా ఉన్నారు. నారా లోకేష్‌తో పాటు అడుగులో అడుగులు వేస్తూ సమస్యలను విన్నవిస్తూ విజయమ్మ, రితీష్ రెడ్డి లు చాలా సేపు ముచ్చటించారు. ప్రస్తుత పరిస్థితులపై సుధీర్ఘంగా చర్చించారు. వైసీపీ అరాచకాలు, ఇతర అంశాలను నారా లోకేష్‌కు వివరించారు. త్వరలో బద్వేలుకు పాదయాత్ర వస్తున్న నేపథ్యంలో వారికి బద్వేలు సమస్యలను విన్నవించినట్లు సమాచారం. అనంతరం విజయమ్మ, రితీష్‌రెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ ఎన్నికల ముందు చెప్పిన హామీలు నెరవేర్చడంలో విఫలం కావడమేగాక దౌర్జన్యాలతో పబ్బం గడుపుకుంటుందని యువగళంలో ప్రజా సమస్యలన్నీ తెలుసుకొని రాబోయే ఎన్నికలకు సిద్ధమవుతూ అఖండ విజయం సాధించేందుకు నారా లోకేష్ ఒక సమిదలా ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే ఈ పాదయాత్రతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయని, రైతులు, కర్షకులు, కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళ్తున్నారన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి స్వాగతం పలకడమేగాక వారి సమస్యలను విన్నవిస్తుంటే వైసీపీ చేస్తున్న పాలన ఎలా ఉందో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నారా లోకేష్‌తో చాలా సేపు పాదయాత్రలో పాల్గొన్నారు.

# బూడిదగుంట పల్లెలో ఘనంగా ఎల్లమ్మ జాతర

– అమ్మవారి సన్నిధిలో రమేష్‌కుమార్‌రెడ్డి





లక్కిరెడ్డిపల్లె, మే 24, ప్రభాతవార్త:

మండలంలోని బూడిదగుంటపల్లిలో బుధవారం ఎల్లమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి క్షీరాభిషేకం చేసి పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించారు. ఈ కార్యక్రమానికి రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు రమేష్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భువనేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో కూలీల సంఖ్యను పెంచాలి

దువ్వూరు, మే 24, ప్రభాతవార్త:



23 గ్రామ పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని ఏపీవో రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో ఉపాధి హామీ పనులపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీల వారీగా ఎంత మంది కూలీలు వస్తున్నారు తక్కువ ఎక్కడుంటే అక్కడ పెంచాలని పనులు సక్రమంగా చేయాలని వేసవిలో కూలీలకు వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కావునా ఉదయం 6కే పనులకు వెళ్లేలా చూడాలన్నారు. పని చేసే చోట ప్రతి రోజు రోజుకు 3 సార్లు ఫొటోలు తీసి పంపాలని అలా చేయకపోతే మస్టరులో హాజరు వేసినా కూలీ డబ్బు రాదన్నారు. అందువల్ల ప్రభుత్వ నిబంధనల మేరకు కూలీలు పనులు చేయాలన్నారు. సమీక్షలో ఈసీ విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాలెంటర్లకు ఘన సన్మానం

గోపవరం,మే 24 ప్రభాతవార్త;



మండలంలోని ప్రజలకు ఉత్తమ సేవలందించిన వాలెంటర్లను బుదవారం ఘనంగా సన్మానించారు.స్థానిక మండల కాంప్లెక్స్‌లోని ఎంపిడిఓ కార్యాలయపు సభాభవనంలో ఈ కార్యక్రమం జరిగింది.అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ సుధాలు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలను అందించాలి ్సన భద్యత వాలెంటర్ల పైన ఉందన్నారు.కార్యక్రమానికి ఎంపిడిఓ హరినారాయణ అద్యక్షత వహించారు.వైసిపి మండల ప్రధాన నాయకులు మల్లికార్జునరెడ్డి,శ్రీరాములు, మాజీ ఎంపిపి సరస్వతమ్మలు పలు అంశాలపై ప్రసంగించారు.అనంతరం ఐదు మంది వాలెంటర్లను సన్మానించి వారిని పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి షేక్‌హసీనా, కార్యదర్శులు విజయకుమార్, శ్రీనివాసుల్‌రెడ్డి, నిఖిత ఆ పార్టీ ప్రదాన నాయకులు అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# వాలంటీర్ల సేవలకు అరుదైన గౌరవం

ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, మే 24 ప్రభాతవార్త

మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సౌభాగ్యం అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వాలంటీర్లకు వారు చేసిన సేవకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన అవార్డులు అందించే కార్యక్రమానికి మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార ్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. అందులోనూ గ్రామాల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా చేరేవిధంగా వాలంటీర్ వ్యవస్థ తీసుకొని రావడం ఎంతో గొప్ప ఆలోచన అని ఆయన అన్నారు. వాలంటీర్లు చేసిన సేవలకు గాను ప్రభుత్వం గుర్తించి సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర వంటి పేర్లతో వాలంటీర్లకు తగిన గుర్తింపు రావడం మంచి తరుణమని అన్నారు. మండలంలోని 175 మంది వాలంటీర్లకుగాను 158 మందికి సేవామిత్ర, ఐదుగురికి సేవా రత్న అవార్డులు రావడం వారు చేసే పనికి మంచి గుర్తింపు వచ్చిందని, ఆడపూరు, పొత్తపి సచివాలయాలకు చెందిన వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలు అందజేశారు. పొత్తపికి చెందిన వాలంటీర్లు మల్లికార్జున, రవి ఇద్దరికి సేవారత్న రావడం జరిగిందని, మిగిలినవారు కూడా సేవా రత్నం, సేవా వజ్రం అవార్డులు వచ్చేలా ప్రజల్లో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలు వారికి అందించేలా చూడాలని వాలంటీర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్, మండల కోఆప్షన్ సభ్యుడు కలీమ్, ఇఓపిఆర్‌డి ప్రసాద్, లక్ష్మీనరసయ్య, కసిరెడ్డి, తుమ్మల శ్రీధర్, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# శేష వాహనంపైన ఊరేగిన శ్రీనివాసుడు



బద్వేలు అర్బన్, మే 24 ప్రభాతవార్త :

శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం వేద పండితులు రమేష్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం ధ్వజారోహణం, కుంభ ప్రతిష్ఠ, అగ్ని ప్రతిష్ఠ, నిత్య హోమంతో పాటు పలు రకాల పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి శేష వాహనంపైన స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, ఈవో శివయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు యం.రమేష్ శర్మ, పరిచాలకులు సాయి చైతన్య ఆధ్వర్యంలో లోకేష్ శర్మ, రమణదీక్షితులు, శ్రావణ్ కుమార్, జయరామ దీక్షితులు, రోహిత్ దీక్షితులు మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా స్వామివారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించి స్వామివారి బ్రహ్మోత్సవాల విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు చిన్ని చెంచురత్నం, వర్దిరెడ్డి శివారెడ్డి, జె.అరుణమ్మ, మహేశ్వరి, సుజాత, రమణమ్మ, ఆలయ సిబ్బంది సాంబయ్య, రాజు, కొండయ్యతో పాటు చిన్ని సురేష్ బాబు, జయరామిరెడ్డి, బిజ్జం రమణారెడ్డి, రాఘవరెడ్డితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రాపూరు ఘాట్‌రోడ్డులో చిరుతపులిని వాహనదారుల భయం భయం

రాజంపేట అర్బన్, మే 24 ప్రభాతవార్త

పెనుశిల అభయారణ్యంలోని చిట్వేలి – రాపూరు ఘాట్‌రోడ్డులో మంగళవారం రాత్రి ఓ చిరుతపులిని రాజంపేటకు చెందిన కొందరు చూశారు. నెల్లూరు నుంచి తిరిగి వస్తుండగా ఘాట్‌రోడ్డులో గోడపై కూర్చొని ఉన్న పులిని చూశారు. వెంటనే రెండు వాహనాలను నిలిపివేశారు. ఎంతసేపటికి పులి పోకపోవడంతో నిదానంగా వాహనంలో భయం భయంగా వచ్చేశారు. ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో బుధవారం వైరల్ అయ్యింది. రాత్రివేళ ఘాట్‌రోడ్డులో ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని చిరుత పులి కదలికను బట్టి స్పష్టమవుతోంది. ఇటీవల కూడా ఓ చిరుత ఘాట్‌రోడ్డులో ప్రయాణికుల కంటపడింది. అదీ ఇదీ ఒకటేనా లేక రెండు ఉన్నాయా అన్నది ఫారెస్ట్ అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. ఏది ఏమైనా చిరుతపులి కదలికల నేపథ్యంలో రాత్రివేళ రాపూరు ఘాట్‌రోడ్డులో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని ఫారెస్ట్ అధికారులు కోరుతున్నారు.

## వార్తకు స్పందన

# నిషేధిత బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

ఓబులవారిపల్లె, మే 24, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లె రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 1085లో ఉన్న 4.85 ఎకరాల భూమిలో అదే గ్రామానికి చెందిన కొందరు రైతులు భూమిని చదును చేయగా వార్తా పత్రికలో పట్టాల పేరుతో చెరువు తట్టు భూమి స్వామా శీర్షికన కథనం ప్రచురితం కావడంతో తహసీల్దార్ పీర్‌మున్నీ, రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమించిన చెరువుతట్టు భూమిని స్వాధీనం చేసుకొని ఆ భూమిలో నిషేధిక హెచ్చరిక బోర్డును నాటి ప్రభుత్వ భూమిలో ఎవరూ ప్రవేశించడం కానీ, ఆక్రమించడం కాని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని విధాలా రెవెన్యూ పరమైన రికార్డులున్నప్పటికీ చెరువు తట్టు భూమి కావునా ఆర్‌ఎస్‌ఆర్‌లో డీ పట్టా నెంబరు నమోదు కాలేదని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమించినా, అన్యాక్రాంతం చేసినా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, వీఆర్‌ఏలు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీగా ఎన్జీవో కాలనీని తీర్చిదిద్దుతాం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, మే 24ప్రభాతవార్త:

రాయచోటి పట్టం ఎన్జీవో కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో రూ.32 లక్షల నిధులుతో పూర్తయిన సిసి రోడ్డు, డ్రెయిన్ పైప్‌లైన్ నిర్మాణాల పనులను శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఎన్జీవో కాలనీలో శ్రీకాంత్‌రెడ్డి పర్యటించారు. ఎన్జీవో కాలనీలోని సమస్యలపై స్థానిక ప్రజలుతో చర్చించారు. ప్రధాన రహదారిలో సిసి రోడ్లు నిర్మాణాలను నిర్మిస్తామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, ఎంపిపి పోలీసు సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వైస్‌ఎంపిపి బైపాల్ రెడ్డి, నాగేంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ల సేవలు అమోఘం

–డాక్టర్ వెంకటరామ్

వైవీయూ, మే 24, ప్రభాతవార్త:



కరోనా కష్టకాలంలో డాక్టర్లు ప్రత్యక్ష దైవంగా మారి కోట్లాది మంది ప్రాణాలు కాపాడిన డాక్టర్ల సేవలు అమోఘం అని డాక్టర్ వెంకటరామ్ అన్నారు. బుధవారం కడప నగరంలోని శ్రీనివాస రెసిడెన్సియల్ ఫంక్షన్ హాల్‌లో రాజస్థాన్ హెర్బల్ ఇంటరే ్నషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్, యునాని, ఆయుర్వేదిక్, ఆలోపతి డాక్టర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి హాజరైన డాక్టర్ వెంకటరామ్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ళ నుండి బయటకు రాలేని క్లిష్ట పరిస్థితుల్లో డాక్టర్లు మాత్రమే ధైర్యంతో కరోనా రోగులకు మెరుగైన వైద్యం అందించి కోట్లాది మంది ప్రాణాలు కాపాడరని గుర్తుచేశారు. కరోనా వస్తే ప్రాణం పోతుంది అనే అపోహ ఉన్నప్పుడు నివారణ ఉందని ధైర్యం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయబాస్కర్‌రెడ్డి, శంకర్, జాఫర్, రాజస్థాన్ కంపెనీ రీజినల్ సేల్స్ మేనేజర్ రియాజ్ ఆలి, రాయలసీమ డిస్ట్రిబ్యూటర్ దాదా కలందర్, కంపెని ప్రతినిధిలు దుర్గ ప్రసాద్, తులసిరామ్ పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

రాయచోటి టౌన్, మే 24ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా రాయచోటి ఏపిజి ఈఏ తాలుకా కార్యవర్గం ఉద్యోగులు ఈనెల 25వ తేదీన నిర్వహించు రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని తాలుకా అధ్యక్షులు ఓ.సాయికుమార్ కార్యదర్శి సుజిత్, ఉపాధ్యక్షులు పుల్లంరాజు, శ్రీనివాసులు నాయక్, సంయుక్త కార్యదర్శి హరిప్రసాద్, పుష్పరాజు కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయినంత వరకు ప్రభుత్వంలో పోరాటం చేస్తామని తెలిపారు. రాయచోటి తాలుకాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, కంటింజెంట్ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున హాజరై రిలే నిరాహార దీక్షను జయప్రదం చేసి మన ప్రధాన డిమాండ్ల సాధనకై తోడ్పడాలని కోరారు.

# ఆర్టీసి టెండర్లను వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలి

– ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు



బద్వేలు అర్బన్, మే 24 ప్రభాతవార్త :

బద్వేలు మరియు పోరుమామిళ్ళ బస్టాండ్ నందు 30 షాపులకు టెండర్లు ప్రాతిపదికన వ్యాపారములు చేసుకొనుటకు ఖాళీ స్థలమును అద్దెకు ఇచ్చుటకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వార్త విలేకరితో డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బద్వేలు, పోరుమామిళ్ళ బస్టాండ్‌ల పరిధిలో వ్యాపారం చేసుకొనుటకు వ్యాపారస్తులకు 30 షాపులకు అవసరమైన ఖాళీ స్థలమును అద్దెకు ఇవ్వడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని వ్యాపారస్తులు వినియోగించుకొని వ్యాపారాలు చేసుకోవచ్చన్నారు. టెండర్లలో పాల్గొనదలచిన వ్యాపారస్తులు ఏ వ్యాపారం చేయదలచుకున్నారో అర్జీ మూలకంగా వ్రాసుకొని డిపో కార్యాలయం నందు సమర్పించవలెనని తెలియజేశారు. వివరాలకు డిపో మేనేజర్ 9959225779, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ 7382865196, బస్ స్టేషన్ మేనేజర్ 9553692209, షాప్ క్లర్క్ 9553692209 నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

# సబ్‌కలెక్టర్ అహ్మద్‌ఖాన్‌కు ఘనంగా వీడ్కోలు



రాజంపేట అర్బన్, మే 24 ప్రభాతవార్త

రాజంపేట సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను తహశిల్దారులు ఘనంగా సన్మానించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ సభాభవనంలో ఆయన వీడ్కోలు సభను నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ, సోమశిల యూనిట్-4 స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌ను భాస్కర్ ఆధ్వర్యంలో తహశిల్దారులు దుశ్శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శిరీషా, డివిజన్‌లోని తహశిల్దారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించాలి

ఎమ్మెల్యే కొరముట్ల



చిట్వేలి, మే 24 ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తెచ్చిన సమస్యలను అధికారులు పరిష్కరించాలని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం చిట్వేలి ఎంపిడిఓ సభాభవనం నందు ఎంపిపి చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా తాను పాల్గొన్నారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అధికారులు తీరును సహించేది లేదని కొరముట్ల అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందివ్వడంలో పూర్తి బాధ్యత అధికారులదేనని గుర్తు చేశారు. మండల పరిధిలో పూర్తయిన గ్రామ సచివాలయాలను జూన్ మొదటివారంలో ప్రారంభిస్తామన్నారు. రెవెన్యూ, విద్యుత్తు, మంచినీరు, ఉపాదిహామి తదితర 17 శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అన్సర్‌బాషా, అజయ్‌రెడ్డి, సుధాకర్‌రాజు, ఎంపిడిఓ మోహన్, తహశిల్దారు మురళీకృష్ణ, ఇఓపిఆర్‌డి రమణ, ఎస్‌ఐ సుబాస్ చంద్రబోస్, అధికారులు గిరిధర్, సుధాకర్, వెంకటాచలపతి, చంద్రకళ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# నేడు గ్రామ వాలంటీర్ల సన్మాన కార్యక్రమం

– ఎంపీడీవో రామకృష్ణయ్య



బద్వేలు అర్బన్, మే 24 ప్రభాతవార్త :

నేడు గురువారం పట్టణంలోని రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం నందు గ్రామ వాలంటీర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.రామకృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణయ్య మాట్లాడుతూ జీఎస్‌డబ్ల్యుఎస్, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ వాలంటీర్ల సన్మాన సభ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. బద్వేలు మండలానికి సంబంధించి ఈ నెల 25వ తారీఖు గురువారం రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం నందు ఉదయం 9 గంటలకు గ్రామ వాలంటీర్ల సన్మాన సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పంచాయతీ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు మరియు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులుతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, మే 24 ప్రభాతవార్తః

మండలంలోని గూడరేవుపల్లె సచివాలయ పరిధిలోని జాండ్ల పంచాయతీ ఆవులయ్యగారిపల్లె, సూరేనాయక్‌తాండా, చీరలవాండ్లపల్లె మూరేవాండ్లపల్లె నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామవలంటీర్లు , అధికారులతో కలిసి గడప గడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన గడప గడపకు కార్యక్రమానికి ప్రభుత్వం నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలకు చేరుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిరెడ్డి కోరుకుంటే దానికి ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని పేదవాడు లాగే ఉండాలని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు ఆలోచన అని అందుకే పేదలకు ఇచ్చే ఇల్ల దగ్గర నుంచి సంక్షేమ పథకాలు అన్నింటిని అడ్డుకోవాలని శతవిధాల ప్రయత్నిస్తున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు రానున్న రోజుల్లో ప్రజలు ప్రతిపక్ష పార్టీలకు మంచి గుణపాఠం చెప్పి మళ్లీ జగనన్న సీఎంగా ఎన్నుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నాని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సర ్పంచి హబీబ్‌బాషా జడ్పీటీసీ ఏటి .రత్నశేఖర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది మరియు వైకాపా నాయకులు పాల్గొన్నారు.